MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక







ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 336 | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-


### విద్యారంగంలో వరల్డ్ క్లాసు వసతులు కల్పిస్తాం

# పెట్టుబడులు పెట్టండి





## ఏపీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు

## విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం

## మెల్‌బోర్న్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్



**అంకుశం ప్రతినిధి అమరావతి అక్టోబర్ 24**

ఆంధ్రప్రదేశ్ లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారుచేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ఆధ్వర్యాన మెల్‌బోర్న్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. 21వ శతాబ్దపు నైపుణ్యాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. %చీజూ% 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు.స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు %వి%12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్ లు, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థాంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.





# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

## కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం

## 19 మంది సజీవ దహనం

## ప్రమాద స్థలంలో హాహాకారాలు



**(అంకుశం ప్రతినిధి, కర్నూలు, అక్టోబర్ 24):**

కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో - మిగతా2లో

# బస్ ప్రమాద దుర్ఘటన.. 16 బృందాలతో దర్యాప్తు

## మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు

## ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు

## ఒకరిని గుర్తించాల్సి ఉంది

## హోం మంత్రి అనిత



**(అంకుశం ప్రతినిధి, కర్నూలు, అక్టోబర్ 24):**

కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన - మిగతా2లో

# ఈనెల 28న ర్యాలీలు జయప్రదం చేయండి..

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 24**

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 28వ తారీఖున పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించడం - మిగతా2లో



# విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

**హైదరాబాద్**



విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. - మిగతా3లో

# కార్యకర్తకు అండ చంద్రన్న బీమా

- ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందజేత
- కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ నమోదు ఒక భరోసా లాంటిదన్న సునీత
- మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 24:** తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు అండ చంద్రన్న బీమా పథకం అనికార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అన్నది ఒక భరోసా లాంటిదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం గంతిమర్రి గ్రామానికి చెందిన ముసలప్ప అనే టీడీపీ కార్యకర్త కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ముసలప్పకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో చంద్రన్న ప్రమాద బీమా క్రింద 5లక్షల రూపాయలు మంజూరైంది. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రం పార్టీ కార్యాలయం నుంచి రాగా ఈ పత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ముసలప్ప కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సునీతకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ పెద్ద మరణించారన్న బాధ నుంచి ఆ కుటుంబం త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు. ఎంతో మంది కార్యకర్తలకు సభ్యత్వ నమోదు ఒక ఆసరాగా మారిందన్నారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు అండగా ఈ సభ్యత్వ నమోదు ఉందన్నారు. కేవలం వంద రూపాయలతో 5లక్షలు ఇన్సూరెన్స్ వచ్చేలా చేసిన.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..



# నిద్రలోనే సజీవ దహనం

-మొదటిపేజీ తరువాయి

తర్వాత, వాటి ఆధారంగా మృతులను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బంధువులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. మరోవైపు, ఈ ప్రమాదంలో గాయపడిన వారి గురించి కూడా సూపరింటెండెంట్ వివరాలు తెలిపారు. మొత్తం 12 మందికి ఆసుపత్రిలో వైద్యం అందించగా, స్వల్ప గాయాలైన 8 మందికి ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. వీరిలో ఒకరికి తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయని, మిగిలిన ముగ్గురి పరిస్థితి మెరుగ్గానే ఉందని ఆయన వివరించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, గాయపడిన క్షతగాత్రులకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రైవేట్ బస్సుల వేగ నియంత్రణ, భద్రతా చర్యలపై చర్చించేందుకు త్వరలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రవాణా మంత్రులు, అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ బస్సు బైక్ ఢీకొట్టింది. ఈ క్రమంలో మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ దారుణ ఘటనలో బైకర్ శివశంకర్‌తో సహా 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమైనట్లు సమాచారం. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బస్సులో నుంచి దూకడంతో ప్రయాణికుల కాళ్లు, తలకు గాయాలయ్యాయి. ఘటన తర్వాత ఆస్పత్రికి వచ్చిన 11 మంది బాధితుల్లో ప్రస్తుతం నలుగురికి వైద్యం కొనసాగుతోంది. స్వల్ప గాయాలైన మరికొందరు ప్రాథమిక చికిత్స అనంతరం తమ స్వస్థలాలకు బయలుదేరారు.

**సీఎం - పీఎం దిగ్భ్రాంతి**

సీఎం రేవంత్ రెడ్డి ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ అధికారులతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కోసం హైదరాబాద్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను కూడా ఏర్పాటు చేశారు. గద్వాల కలెక్టర్, ఎస్పీని ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. ఈ ఘోర ప్రమాదంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ప్రధాని సహాయ నిధి నుంచి పరిహారం ప్రకటించారు.





కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం ఆరా

హైదరాబాద్: కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్? రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే హెల్ప్? లైన్? ఏర్పాటు చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు జెన్?కో సీఎండీ హరీష్?ను వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు.

గద్వాల కలెక్టర్, ఎస్పీ అక్కడే అందుబాటులో ఉండాలని, బాధిత కుటుంబాలకు అండదండగా ఉండాలని సూచించారు. మృతుల గుర్తింపుతో పాటు క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందించే చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రమాద ఘటనపై తెలంగాణ ప్రభుత్వం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది

ఎం.శ్రీరామచంద్ర- అసిస్టెంట్ సెక్రటరీ-991291954

ఈ.చిట్టిబాబు-సెక్షన్ ఆఫీసర్-9440854433

గద్వాల్ కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం నంబర్-9502271122

కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్ నంబర్ 9100901599-9100901598

కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూం నంబర్ 9100901604

గద్వాల్ పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 8712661828


బాధిత కుటుంబాలు.. ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ తెలిపారు.

# విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

-మొదటిపేజీ తరువాయి

భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వెంటనే 2 లక్షల



ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

**ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు.**

సీఎం రేవంత్.. దమ్ముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్ రా.. హరీశ్‌రావు సవాల్

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారు అని హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## బస్ ప్రమాద దుర్ఘటన.. 16 బృందాలతో దర్యాప్తు

-మొదటిపేజీ తరువాయి

ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. " బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోంది" అని ఎస్పీ వివరించారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం

-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

**ప్రాణాలతో బయటపడిన వారు వీరే..**

ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## ఈనెల 28న ర్యాలీలు జయప్రదం చేయండి..

-మొదటిపేజీ తరువాయి

జరుగుతున్నదని ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడానికి అన్ని చర్యలు పార్టీ తీసుకుంటున్నదని ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొనాలని రాష్ట్ర భవిష్యత్తు కోసం వైద్యం వ్యాపారం కాకుండా చూడాలన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మేధావులు స్వచ్ఛంద సంస్థలు పార్టీలకతీతంగా యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కాకుండా చూడాల్సిన బాధ్యత మాతోపాటు ప్రతి ఒక్కరిపై ఉందనికేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి అన్నారు ధర్మవరం నియోజక కేంద్రాలలో ఈనెల 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడానికి నిరసిస్తూ ర్యాలీని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పోస్టర్లను వారు విడుదల చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే సామాన్య ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని, పేద విద్యార్థులకు విద్య అందదు అని వారు స్పష్టం చేశారు. నేటి ఎన్డీఏ ప్రభుత్వం వివిధ పథకాలు, ప్రజలను ఎన్నో ఇక్కట్లకు గురిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి అన్న పథకానికి అర్థం ఉండేలా చూడాలని తెలిపారు. కావున నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాటేస్తున్న కల్తీ కల్లు

**నిజామాబాద్ :** కల్తీ కల్లు కాటేస్తుంది. కల్తీ కల్లు కు ప్రాణాలు హరి మంటున్నాయి. కామారెడ్డి జిల్లాలో పలు సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో కల్తీ కల్లు కు బానిస గా మారి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కల్తీ కల్లు తాగుదామని వెళ్తే కాటికి పంపేశారు..కల్తీ కల్లు లో ఏమేం కలుపుతున్నారో తెలుసా..! కల్తీ కల్లు ప్రాణాలు తీస్తుందని తెలిసినా.. చాలా మంది దానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండ టంతో కల్లు కాంపౌండ్లలోకి వెళ్లి ఆ కల్తీ కల్లు, రసాయనాలు కలిపిన కల్లు తాగి.. ఆరోగ్యాలు పాడు చేసుకుంటు న్నారు. కల్తీ కల్లు తాగి ప్రాణాలు కోల్పోతున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.సహజంగా చెట్ల నుంచి వచ్చే కల్లులో రసాయనాలు, నీళ్లు, ఇతర పదార్థాలు కలిపి భారీ మొత్తం లో తయారు చేసి కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇలాంటి కల్లు తాగడం వల్ల అవయవాలు పనిచేయకుండా పోయి ప్రాణాంతకంగా మారుతోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు తాగడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. కేవలం మత్తు కోసమే కాకుండా.. కల్లులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని చెబుతూ ఉంటారు.అందుకే ఊర్లలో కల్లు తాగడం అనేది పెద్ద సమస్యగా, వింతగా చూడరు. కానీ పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి స్వచ్ఛమైన కల్లు దొరకడం చాలా కష్టం. కల్లులో రసాయనాలు, ఇంకా వేరే వేరే పదార్థాలు కలిపి.. కల్తీ చేసి.. కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇదే ఇప్పుడు పట్టణ ప్రజల ప్రాణాలపైకి తీసుకువస్తోం ది. కల్తీ కల్లు తాగి.. అస్వస్థతకు గురి కావడం, దానికి అలవాటై అనారోగ్యం పాలు కావడం, చివరికి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కల్తీ కల్లు తాగి చనిపోయిన సంఘటనలు వెలుగుచూసిన ప్రతీసారి.. అధికారులు హడావుడి చేసినా.. పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.కల్తీ కల్లులో కలిపే రసాయనాలు మనుషుల మరణానికి దారితీస్తాయి. లేదా దీర్ఘకాలికంగా శరీరంలోని అవయవాలను పూర్తిగా దెబ్బతీసి మృతికి కారణం అవుతు న్నాయి. కల్తీ కల్లు తాగడం వల్ల మనుషులకు చాలా దుష్ప్రభావాలు ఉంటాయి. కొం దరికి వెంటనే మరికొందరికి దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కల్తీ కళ్ళు సేవించి 19 ఏళ్ల యువకుడు మృతి తాజాగా కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ నాగిరెడ్డిపేట మండలంలో, జరుగుతున్న కల్తీ కళ్ళు విషయం వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటన మరోసారి.. చర్చకు దారితీసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామానికి చెందిన ధ్యాకమొల్ల,కుమార్ అనే 19 సంవత్సరాలు యువకుడు కూలి పని చేసుకుంటూ కల్తీ కల్లు సేవించడం వల్లే మృతుడి చావుకి కారణమని పరిసర ప్రాంతంలోని ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్యానికి బానిసై,కల్తీ కల్లు తాగి కుటుంబ సభ్యులను తరుచూ బాధపెట్టేవాడు.మృతిడికి,పెళ్లి కాలేదు.మృతుడికి అన్న నాగరాజు ,హైదారాబాద్ లో కూలి పనులు చేసుకుని జీవిస్తాడు.మృతుడి మరణం తో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు స్థానికులు తెలిపారు. కనీసం అధికారులు ఇకనైనా యువకులను మత్తుకు అలవాటు పడకుండా కల్తీ కల్లుకాటుకు మృత్యువాత పడకుండా కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.కల్తీ కల్లు విక్రయిస్తున్న దుకాణ యజమానులపై ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలను కాపాడవలసిన అధికారం ఆప్కారి శాఖకు ఉన్నదని, గ్రామాలలో చెట్లనుండి గీసిన కళ్ళు కరువై చెత్త కంపెనీల నుండి కెమికల్ ద్వారా రసాయనాలు తీసుకొచ్చి మత్తుకు యువతను బానిసను చేస్తూ కాసులు జమ చేసుకుంటూ ప్రజల ప్రాణాల ఉసురు పోసుకుంటున్న,కల్తీ కల్లు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# భైరవాణితిప్ప ప్రాజెక్టును కృష్ణా జలాలతో నింపుతాం..







- వాణి విలాస్ ప్రాజెక్టు నుంచి 3వేల క్యూసెక్కులు విడుదల చేస్తే మనకు వస్తోంది 600 క్యూసెక్కులు మాత్రమే.. విప్ కాలువ
- లిగంగామాతకు గంగ పూజ, జలహారతి ఇచ్చిన విప్ కాలువ, ఎమ్మెల్యే అమిలినేని,
- బీటీపీ గెస్ట్ హౌస్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి మొక్కలు నాటిన ఎమ్మెల్యేలు అమిలినేని, కాలువ

**అంకుశం న్యూస్ రాయదుర్గం అక్టోబర్ 24:** భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలతో నింపుతామని రైతుల కళ్ళల్లో ఆనందమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహకారంతో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు అన్నారు. వారం రోజులుగా ఎగువ ప్రాంతం కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు వాణివిలాస్ సాగర్ నుంచి నీటిని విడుదల చేయగా బీటీపీకి చేరడంతో నేడు విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం, రాయదుర్గం టీడీపీ నాయకులు, రైతులతో కలసి గంగ పూజ, జలహారతి చేపట్టారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అడుగుతున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సీఎం చంద్రబాబు నాయుడుచొరవతో బీటీపీ ప్రాజెక్ట్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చ జెండా ఊపరన్నారు..బీటీపీ ప్రాజెక్టు పనులను గత ప్రభుత్వం ఐదేళు పక్కన పెట్టిందన్నారు.. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సురేంద్రబాబు తాను పలుమార్లు ముఖ్యమంత్రి గారిని కలసి ఒప్పించి తిరిగి పనులు ప్రారంభించామన్నారు.. ఎక్కడా కూడా పనులు ఆపకుండా బీటీపీ కాలువ పనులు పూర్తి చేసి బీటీపీతో పాటు చెరువులకు కృష్ణా జలాలు తీసుకువస్తామని అన్నారు..మేము ఎమ్మెల్యేలుగా ఎన్నికైన తరువాత బీటీపీ రెండవ సారి నిండటం గంగ పూజ, జలహారతి ఇవ్వడం శుభపరిణామం.. ఇలాగే ప్రతి ఏడాది నిండితె కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల ఆయకట్టు రైతులకు నీరు ఇస్తే బంగారు పంటలు పండిస్తారని అన్నారు..ఆయకట్టు రైతులు అందరూ అన్నదమ్ముల మాదిరిగా నీటిని వినియోగించుకుని పంటలు పండించుకోవాలన్నారు.. సురేంద్రబాబు కాలువ మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాణివిలాస్ ప్రాజెక్ట్ నుంచి 3000 క్యూసెక్కులు దిగివకు విడుదల చేస్తుంటే మనకు వచ్చేటప్పటికి 600 క్యూసెక్కులు మాత్రమే వస్తున్నాయని మధ్యలో కర్ణాటక ప్రాంతంలోని చెరువులకు నీరు నింపుకునుటున్నారని ఇలాగే ఇన్ ఫ్లో మరో 6 రోజుల పాటు కొనసాగితే 2 టీఎమ్ సీ ల నీళ్లతో డ్యామ్ పూర్తిస్థాయిలో నిండుతాయన్నారు.. అనంతరం బీటీపీ గెస్ట్ హౌస్ వద్ద ఉన్న అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. అక్కడే మొక్కలు నాటడం జరిగింది..

# సంక్షేమం మా ప్రభుత్వ లక్ష్యం.

- నంద్యాల జిల్లాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి
- సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం, భూమి పూజలు.

**అంకుశం న్యూస్ నంద్యాల్ అక్టోబర్ 24:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెలుతుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళు తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

శుక్రవారం నంద్యాల జిల్లాలోనీ నందికొట్కూరు, శ్రీశైలం, నంద్యాల, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటనలతో ఎంపీ నిధులతో చేపట్టిన మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మరికొన్ని పనులకు భూమి పూజలు చేశారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడ్యాల మండలం భాస్కా పురం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, జూపాడుబంగ్లా మండలం



రామ సముద్రం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, మండల కేంద్రమైన పాములపాడు ఎస్. సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం శ్రీనగర్ గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, పాణ్యం నియోజకవర్గం కొండజూటూరు గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన ఆర్ ఓ ఫాంట్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అదేవిధంగా నంద్యాల ఎన్ జీ ఓ కాలనీలో ఏరో కిడ్స్ మాడల్ స్కూల్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. అలాగే పాణ్యం మండలం మద్దూరు గ్రామం లో రూ. 5లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, మండల కేంద్రం పాణ్యంలోని దొంగు రస్తా రూ. 9 లక్షలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డు ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ తరిగోపుల నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎస్ టెలికామ్ సంస్థ సలహాకమిటీ సభ్యులు కురువ రమేష్. పాణ్యం శ్రీనివాస యాదవ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, పాములపాడు టీడీపీ నాయకులు గాండ్ల రవి. గాండ్ల సురేష్ .కే వెంకటేశ్వర్లు. టేకూరి సాయి. అన్వర్ భాష. పాములపాడు సర్పంచ్ భాగ్యమ్మ. రాజశేఖర్. కురువ ఎల్లయ్య. సాయికుమార్. మిట్టకందాల చింతల కుమార్, పాణ్యం మండలం మద్దూరు గణపం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు


- జిల్లా ఎస్పీ ఆదేశాలతో ...స్త్రీలు మరియు పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర అంశంపై పోటీలు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 24:** పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారుజిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పోలీసు పిల్లలకు శుక్రవారం వ్యాసరచనలు మరియు వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ఆధ్వర్యంలో విద్యార్థులకు " స్త్రీలు మరియు పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర " అంశంపై ఈ రెండు పోటీలు కూడా జరిగాయి. వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో ప్రతిభ చూపిన పోలీసు పిల్లలను గుర్తించి త్వరలో వీరికి ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్, మగ్బూల్ , రమేష్ నాయక్ మరియు నగరంలో పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తలెత్తకుండా చూస్తాం

-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 24:** మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడతామని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి అన్నారు. ఎర్రగుంట గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం మండల పరిషత్ నిధులతో శుక్రవారం బోరు, పైప్ లైన్ వేయించారు.. గ్రామంలోని రోడ్డు మీద వర్షపు నీరు నిల్వ ఉంటున్న సమస్యను గ్రామ ప్రజలు తెలపగా పరిష్కారానికి నిమిత్తం చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గొందిరెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు సిబ్బంది సమయాన్నికూలంగా విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈఈవరలక్ష్మి, శివ, రాజశేఖర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి


- అధికారులు సిబ్బందికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బంది, హెల్త్ ఆఫీసర్లతో సమీక్ష




**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబరు 24 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోమరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. నగరంలో గత రెండు రోజులు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ నందు అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇంజనీరింగ్ సిబ్బంది, హెల్త్ ఆఫీసర్లు ఈ సమీక్షలో పాల్గొని.. వర్షాలపై తీసుకుంటున్న చర్యల్ని వివరించారు. గురువారం రాత్రి వర్షం కురిసిన సమయంలో అధికారులు, పోలీసులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాగా స్పందించారన్నారు. అర్ధరాత్రి వేళలో కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా కాల్వల వద్ద చర్యలు చేపట్టారన్నారు. అయితే వర్షాలు ఇంకా ఎక్కువగా ఉన్నాయని అధికారులు అప్రమత్తంగా ఉంటూ.. ప్రజలకు తగిన సూచనలు చేయాలన్నారు. నడిమి వంక, మరువ వంక, నగర శివారు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎక్కడైనా పూడిక ఎక్కువగా ఉన్నా.. ప్రవాహానికి అడ్డంకులు ఉన్నా అక్కడ పనులు చేపట్టాలన్నారు. నగరంలో వంకల చుట్టూ ఆక్రమణలు ఉన్నాయని.. దాని వలనే ముంపు సమస్య వస్తోందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని పూర్తి స్వేచ్ఛనిచ్చినా ఎందుకు స్పందించలేదన్నారు. ప్రస్తుతం ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలతో వాటిని పట్టించుకోకుండా ఉండొద్దని భవిష్యత్ లో వచ్చే పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాలన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది, కార్మికులు 24/7 అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్ పై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని.. దీనిపై ఎన్నిసార్లు చెప్పిన తీరు మారడం లేదన్నారు. ఇలా ఉంటే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## తిరుమలలో జలకళ
# సంతరించుకున్న జలాశయాలు

**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 24:** తిరుమలలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఐదు ప్రధాన జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి. వరదనీటి ప్రవాహంతో మొత్తం ఐదు జలాశయాల్లోకి నీరు చేరుకుంటోంది. గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో ఒక గేటును తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుత నీటి నిల్వలు తిరుమలకు 215 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయి. శుక్రవారం ఉదయం 8 గంటల సమయానికి జలాశయాల నీటిమట్టం వివరాలు ఇలా ఉన్నాయి. పాపవినాశనం డ్యామ్ :- 696.05 మీ. FRL :- 697.14 మీ. నిల్వ సామర్థ్యం :- 5240.00 లక్షల గ్యాలన్లు.ప్రస్తుత నిల్వ :- 4890.65 లక్షల గ్యాలన్లు.గోగర్భం డ్యామ్ :- 2893.80 అడుగులు FRL :- 2894.00 అడుగులునిల్వ సామర్థ్యం :- 2833.00





లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ :- 2804.89 లక్షల గ్యాలన్లు.ఆకాశగంగ డ్యామ్ :- 863.10 మీ FRL :- 865.00 మీ.ల్వ సామర్థ్యం :- 685.00 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ :- 537.00 లక్షల గ్యాలన్లు. కుమారధార డ్యామ్ :- 896.15 మీ. FRL :- 898.24మీ.నిల్వ సామర్థ్యం :- 4258.98 లక్షల గ్యాలన్లు.ప్రస్తుత నిల్వ :- 3739.05 లక్షల గ్యాలన్లు.పసుపుధార డ్యామ్ :- 893.20 మీ. FRL:- 898.24 మీ. నిల్వ సామర్థ్యం :- 1287.51 లక్షల గ్యాలన్లు.ప్రస్తుత నిల్వ :- 548.16 లక్షల గ్యాలన్లు.

## అయ్యప్ప నగర్ లో అధ్వానంగా రోడ్డు, ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**కనిగిరి అక్టోబర్ 24 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పంచాయతీ పరిధిలో నెల్లూరు రోడ్డులో నందుగల అయ్యప్ప నగర్ లో రోడ్డు అధ్వాన్నంగా నీటితో నిండిపోయి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా చెట్లు పెరిగిపోయి, దోమల బెడదతో గృహాలు నిర్మించుకున్న వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నీరు ప్రవహించేందుకు వీలు లేక గృహ నివాసాల మధ్యనే నీరు నిలబడిపోయి గుంతలు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.పామూరు పంచాయతీ వారు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రజలు కోరుతున్నారు.

## మంచిగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

- రైతులకు మెరుగైన సేవలందించండి
- రామగిరి పీఏసీఎస్ సభ్యులకు ఎమ్మెల్యే పరిటాల సునీత
- అట్టహాసంగా రామగిరి పీఏసీఎస్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 24 :**రాప్తాడు నియోజకవర్గం లోని ప్రతి రైతుకు అండగా ఉండాలని రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందించి మెరుగైన సేవలందించాలని రామగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ (పీఏసీఎస్) సభ్యులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో పీఏసీఎస్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా సాగింది. ఛైర్మన్ గా కె.ముత్యాలప్ప, సభ్యులుగా నాగరాజు, చంద్రాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పీఏసీఎస్ ఛైర్మన్ అయినా.. లేదా ఇతర సభ్యులు అయినా ఈ పదవుల్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను అందించాలన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రుణాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణాలు అందాలన్నారు. బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## ఎమ్మెల్యే అమిలినేనిని సన్మానించిన కాలువ భరత్



**అంకుశం న్యూస్ రాయదుర్గం అక్టోబర్ 24:** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోనిఅనంతపురం జిల్లా బీటీపీ ప్రాజెక్ట్ వద్ద జలహారతి కోసం రాయదుర్గం పట్టణం ఆర్ అండ్ బీ అతిథి గృహానికి విచ్చేసిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారిని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ సన్మానించారు..

## ఎంపీడీఓల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా బి.విజయలక్ష్మి



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 24:** ఎంపీడీఓల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా బి.విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ లో గురువారం జరిగిన ఎంపీడీఓల సమావేశంలో ఆమెను జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. పరిపాలన, సిబ్బంది నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఎంపీడీఓలకు పంచాయతీ కార్యదర్శులకు మధ్య సమన్వయం లోపం లేకుండా గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడతామన్నారు.

## ప్రజా దర్బార్ తో ప్రజలకు మరింత చేరువ-కొత్తపేట ఎమ్మెల్యే బండారు

- 43 దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహణ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 24:** ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ప్రజల నుంచి పిర్యాదులు, వినతులను స్వీకరించారు.మొత్తం 34 వినతులు అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని, పిర్యాదును పరిష్కరించే విధంగాపనిచేస్తున్నామన్నారు. 43 దఫాలుగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు.

## వైసిపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 24:** చంద్రబాబు (కూటమి) ప్రభుత్వం , ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరుణకు చేయడానికి వ్యతిరేకంగా "వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ", జాతీయ అధ్యక్షులు – మాజీ ముఖ్యమంత్రి వర్యులు "శ్రీ . వై యస్ . జగన్మోహన్ రెడ్డి గారి" పిలుపు మేరకు , "శ్రీ . కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారి" ఆదేశాలమేరకు "కోటి సంతకాల సేకరణలో" భాగంగా ధర్మవరం పట్టణంలో 33 వ వార్డ్ (మారుతీనగర్) లో వార్డ్ కౌన్సిలర్ – శ్రీ . యర్రగుంట భాగ్యలక్ష్మి , వార్డ్ ఇంచార్జ్ – బడన్నపల్లి కేశవరెడ్డి , దేవరకొండ రమేష్, డి . అనిల్ రెడ్డి , బండి శివ , సుధాకర , రాజారెడ్డి , విశ్వనాథ్ , యన్ . మురళిధర , శేఖర్ , అనిల్కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు ప్రమాదాలు జరగడానికి వీల్లేదు

**- రోడ్డు భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లిజిల్లా ఎస్పీ పి జగదీష్**

**అంకుశం న్యూస్‌అనంతపురం, అక్టోబర్ 24 :** జిల్లాలో రోడ్డు భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా వాహనాల పార్కింగ్ స్థలాలను గుర్తించాలని, నగరపాలక సంస్థ, ట్రాఫిక్ అధికారులు జాయింట్ తనిఖీ చేసి ప్రైవేట్ భూములను కూడా గుర్తించాలన్నారు. గుత్తి - గుంతకల్లు రోడ్ లోని రోడ్ మరియు ఆర్ఓబిని, రాప్తాడు వద్ద రైల్వేలైన్ ఉన్న బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బస్సులను ఆపేందుకు గుర్తించిన స్థలాల్లోనే మార్కింగ్ వేసి అక్కడే బస్సులు నిలిపేలా మున్సిపల్ కమిషనర్ తో సమన్వయం చేసుకొని ఆర్టీసీ అధికారులు చర్యలు



చేపట్టాలన్నారు. ఎన్ఐసి వారు అభివృద్ధి చేసిన ఐరాడ్ యాప్ లో సిహెచ్సి మరియు ఏరియా ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారి వివరాలను డేటా ఎంట్రీ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు 100 శాతం డేటా ఎంట్రీ చేయాలని, పెండింగ్ ఉండడానికి వీలులేదని, డేటా ఎంట్రీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి నిత్యం శిక్షణ నిర్వహించాలన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ రోడ్డు ప్రమాదాలు



జరగకుండా అధికారులందరూ సమన్వయంతో పోలీసులు ఇతర అధికారులు పనిచేయాలని అందరూ కలిసికట్టుగా కదలాలని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు

ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకిర్, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్.అండ్.బి ఈఈలు రాజగోపాల్, ప్రసాద్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, డిసిహెచ్ఎస్ నవీన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువతను కాపాడుకుందాం

**- మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిస్తాం!..**

**- మాదక దవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెం.1972 కు ఫోన్ చేసి తెలపండి.**

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్ పి ఎస్ సతీష్ కుమార్**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి - అక్టోబరు ,24 :** విద్యార్థినీ విద్యార్థులు మంచిని, చెడును తెలుసుకొని గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా యువత ఉండాలని.. శ్రీ సత్య సాయి జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్ పి ఎస్ సతీష్ కుమార్ లు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందలి కాన్ఫరెన్స్ హాల్లో.... జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు నివారణ పై జిల్లాస్థాయి ఈగల్ కమిటీ సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యువత మంచి చెడులను గమనించి మాదకద్రవ్యాలకు దూరంగా



ఉండాలన్నారు. భావి భారత పౌరులుగా దేశభవిష్యత్తులో యువత కీలక పాత్ర పోషిస్తారు అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ప్రేరేపణలకు ప్రభావితం కాకూడదని అన్నారు. ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలన్నారు. జిల్లాలోని కళాశాలలు పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యా సంస్థలో మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని, ఇందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ... యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పెడదారిన పడి తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోకూడదని అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం మాదక ద్రవ్యలపై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరు అనునిత్యం గమనిస్తూ ఉంటారని తెలిపారు. ప్రతి కళాశాల ప్రధాన ద్వారం వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రదర్శించేలా అధికారులు కృషి చేయాలన్నారు. గంజాయి మత్తు లాంటి డ్రగ్స్ నివారణకు వారధి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, బైండోవర్ అయిన కేసులలో మరల వారు మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా ఇలాంటి కేసులలో పట్టుబడిన వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నివారణ, టోల్ ఫ్రీ నెంబర్ లకు సంబంధించిన ప్రచార పోస్టర్లను జిల్లా ఎస్పీతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, డిఎస్పీలు, డిఎంహెచ్ఓ, డీఈవో, డిఐఓ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు అందించాలి

**- రామగిరి మండల అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- సరైన వివరాలతో రాకపోవడంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం**

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 24:** రాప్తాడు నియోజకవర్గం లోనిరామగిరి మండలంలోని భూ సమస్యలకు, వివాదాలకు వెంటనే పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. రామగిరి మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ లో ఉన్న పనులు, ప్రజా సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని శాఖల అధికారులు సరైన వివరాలతో రాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సమావేశానికి హాజరయ్యేటప్పుడు అధికారుల వద్ద సమగ్రమైన




సమాచారం ఉండాలన్నారు. మండలంలో ఎన్ని ఎకరాల భూములకు సరిఅయిన రికార్డులు ఉన్నాయి. ఎన్ని ఎకరాలకు రికార్డులు సరిగా లేవన్న విషయంపై చర్చించారు. దీనిని వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే భూముల స్వాధీనంలో ఒకరు ఉంటే.. రికార్డుల్లో మరొకరి పేరు ఉందని ఇలాంటి తప్పిదాలు చాలా జరిగాయని.. వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. సోలార్ ప్రాజెక్టుల కోసం సాగులో లేని భూములను సేకరించాలని సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు సేకరించారన్నదానిపై చర్చించారు. రేషన్ కార్డుల విషయంలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఉండాలన్నారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో పురోగతి గురించి చర్చించారు. ఇప్పటివరకు ఎంతమందికి ఇళ్ల పట్టాలిచ్చారు.. అందులో ఎంతమంది ఇళు నిర్మించుకున్నారన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం పట్టాలు తీసుకున్న వారు, అర్హత లేని వారికి పట్టాలు ఇవ్వడం వంటివి గుర్తించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు, ఇళ్లు అందేలా చూడాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో కమ్యూనిటీ హాల్స్, రోడ్లు, కల్వర్టుల నిర్మాణం గురించి చర్చించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇంకా అర్హత ఉండి కూడా రాని వారి వివరాలు గురించి తెలుసుకున్నారు. నవంబర్ నెలలో వారికి డబ్బు జమవుతుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఎంత మేర రుణాలు ఇచ్చారన్నది ఆరా తీశారు. అలాగే సరిగా పనిచేయని యానిమేటర్ల పై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ తరపున 68 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాల్సిఉందన్నారు.

# డ్రగ్స్ గంజాయి పై కఠినంగా వ్యవహరించాలి

**- డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లిఎస్పీ పి జగదీష్**

**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 24 :** అనంతపురం జిల్లాలో ఎక్కడ డ్రగ్స్ ఉండడానికి వీల్లేదనిడ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులు కఠినంగా వ్యవహరించాలనిజిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు - అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, NCORD) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఆనంద్ జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



సామాజిక సంక్షేమ శాఖ (ఎన్ఎంబిఏ), డిఎంహెచ్ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్, ఎక్సైజ్ శాఖ, డిఈఓ, ఆర్ఐఓ, మరియు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ విభాగం అందరూ కలిసి విద్యార్థులు మరియు ప్రజలలో ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, QR కోడ్ గురించి, అలాగే డ్రగ్స్ మరియు గంజాయి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. డీ-అడిక్షన్ సెంటర్ మరియు ప్రిజన్ వార్డ్ లను బలంగా ఏర్పాటు చేయాలని, డ్రగ్ వ్యసన బాధితుల పునరావాసానికి సమర్థవంతంగా పనిచేయాలని డిఎంహెచ్ఓ మరియు జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. మున్సిపల్ మరియు పంచాయతీ అధికారులు తమ పరిధిలోని విడిచి పెట్టబడిన మరియు అనుమానాస్పద ప్రదేశాలను పర్యవేక్షించాలి, మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో



ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, పిడి నేషనల్ హైవే తరుణ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డీఈవో ప్రసాద్ బాబు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎఫ్ఆర్ఓ శివరాం, జిజిహెచ్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, జిల్లా సిరికల్చర్ అధికారి విజయకుమార్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్ సి పి నేతలకు సన్మానం

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 24:** ధర్మవరం లో నూతనముగా పదవీ బాధ్యత లు చేపట్టిన వైసిపీ నేతలకు సన్మానం కార్యక్రమం జరిపారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆదేశాలు మేరకు పట్టణం లో వై సిపీ పార్టీ.ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో బడన్నపల్లి నరసింహులు, ముట్ట, తేజ నటరాజ్, మల్లికా పోతలయ్య, రాఘవ తదితరులు పాల్గొన్నారు. ఇంకా దేవరకొండ రమేష్, ఎమ్. చౌడప్ప, గరుడం పల్లి నారాయణ స్వామి, కునుతురు గోపాల్ తదితరులు పాల్గొన్నారు..



## బాణాసంచా ప్రేలుడు ఘటన మృతులకు 15లక్షలు చప్పున పంపిణీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 24:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో ఇటీవల సంభవించిన బాణాసంచా ప్రేలుడు ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాన్ని



ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 15 లక్షలు చొప్పున చెక్కులు అందజేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆర్డిఓ దేవరకొండ, అఖిల,కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులన్నారు.

## బాణాసంచా ప్రేలుడు ఘటన మృతులకు 15లక్షలు చప్పున పంపిణీ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 24:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరంలో ఇటీవల సంభవించిన బాణాసంచా ప్రేలుడు ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాన్ని ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 15 లక్షలు చొప్పున చెక్కులు అందజేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆర్డిఓ దేవరకొండ, అఖిల, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులన్నారు

## రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాగేంద్ర స్వామి పుట్ట ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి, ప్రముఖ నేత్రవైద్య దంపతులు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 24:** అనపర్తి నుండి కొత్తూరు వెళ్ళు దారిలో కొప్పసాని చెరువు దగ్గర శ్రీ కనకదుర్గ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ నాగేంద్ర స్వామి పుట్ట ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్ని,



అన్నసమారాధనను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ప్రముఖ కంటి వైద్యులు తేతలి సత్యనారాయణరెడ్డి మస్తానమ్మ దంపతులు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 24:** పోలీసు అమర వీరుల దినోత్సవాల సందర్భంగా రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పరీక్షలను సీఐ శ్రీహర్ష ఆధ్వర్యంలో హెచ్ఎం రాజేశ్వరి నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మొదటి



బహుమతి 9వ తరగతికి చెందిన నవ్యశ్రీకి, రెండో బహుమతి 10 వ తరగతి జోషియా బేగం, మూడో బహుమతి కె.నందిని కి రాప్తాడు పోలీసులు బహుమతులు అందజేశారు.

## జాతీయ స్థాయిలో పతకాలు తేవాలి

**-క్రీడలు క్రీడాకారుల భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తాయి**

**-పోటీలను ప్రారంభించిన ఎమ్ఎల్ఏ అధితి గజపతి**



**విజయనగరం, అక్టోబర్ 24(అంకుశం పత్రిక):** ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్, విజయనగరం జిల్లా తైక్వాండో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరం పట్టణంలోని స్పోర్ట్స్ అథారిటీ రాజీవ్ ఇండోర్ స్టేడియంలో 42వ అంతర్ జిల్లాల జూనియర్ తైక్వాండో పోటీలు (క్యోరిగి) 15 వ పూంసే పోటీలు,




8వ క్యాడేట్ కొరిగి, పూమ్సే పోటీలను గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు కుమార్తె విజయనగరం ఎమ్ఎల్ఏ అయిన అధితి గజపతి ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్ఎల్ఏ అధితి గజపతి మాట్లాడుతూ... విజయనగరంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని, క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరచి మొదటి స్థానాల్లో నిలిచిన వారు బెంగుళూరులో జరుగు జాతీయ స్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించాలన్నారు. క్రీడలు భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తాయని, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్ డి ఓ వెంకటేశ్వరరావు, విజయనగరం జిల్లా టిడిపి కార్యదర్శి ఐవీపీ రాజు, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను, సంయుక్త కార్యదర్శి గురుస్వామి, టోర్నమెంట్ ఆర్గనైజర్ మరియు రాష్ట్ర అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి చారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.